# సర్కారు బడుల్లో పౌష్టికాహారం



విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

- **పిల్లల ఆరోగ్య పరిరక్షణే సీఎం కేసీఆర్ ధ్యేయం**
- **ముఖ్యమంత్రి ఆశయం అభినందనీయం**
- **శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్**
- **మెనూ అద్భుతం : నన్నపునేని**
- **మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం**

పోచమ్మమైదాన్, అక్టోబర్ 6: సర్కార్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తున్నదని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ అన్నారు. కలెక్టర్ పి.ప్రావీణ్య, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి శుక్రవారం మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పతకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు అల్పాహారం ఆరగించారు. అనంతరం బండా ప్రకాశ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ముందుచూపుతో పిల్లల చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే మధ్యాహ్న భోజనం, రాగిజావ అందిస్తున్న ప్రభుత్వం.. తాజాగా అల్పాహారం అందించే పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

### అల్పాహార పథకం ఆదర్శం

ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అల్పాహార పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే మౌలిక వసతులు కల్పించారన్నారు. అల్పాహార పథకం వల్ల పిల్లలందరూ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటూ చదువుపై ఏకాగ్రత పెంచుకుంటారని తెలిపారు. అల్పాహార పథకం మెనూ అద్భుతంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ ఆశయం, ఆయన పేద విద్యార్థుల కోసం పడే తపన అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, కార్పొరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్



ఆనందం వ్యక్తం చేస్తూ అల్పాహారం ఆరగిస్తున్న విద్యార్థినులు



మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్న విద్యార్థులు



**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Amunuri Sampath, S/o: Veeraiah, Age: 30 years, Occ: Agriculture, R/o; H.No. 1-80, Ramnagar Gatlanarsingapur village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

All that the Residential House with open place property bearing GP H.No. 180 to an extent of 232.73 Square yards its equivalent to an extent of 194.59 Square meters, RCC Plinth area 653.15 Square feets, within the boundaries
East: House of Yangala Veeramallu
West: House of Vadlakonda Komuramma
North: GP Road
South: House of Yuddaavi Thirupathi
Is situated at Ramnagar village Bheemadevarapally mandal of Hanamakonda dist
Date: 06-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన కోట ప్రకాశ్, తండ్రి: సాంబయ్య, నివాసం: ఇంటి నెం. 5-82, నచీనపల్లి గ్రామం, దుగ్గొండి మండలం, వరంగల్ జిల్లా వాస్తవ్యులు గారు హన్మకొండ జిల్లా మరియు మండలం, వడ్డేపల్లి గ్రామం జవహర్ కాలనీలోని సర్వే నెం. 27/C లో గల ఖాళీ ప్లాట్ నెం. 2, విస్తీర్ణం: 196.66 చ.గజాలు లేదా 164.40 చ.మీ. ఇందు షెడ్యూలు దాఖలు గల భూమిని కొనుగోలు చేయుటకు గాను శ్రీ గవిని అంజయ్య, తండ్రి: సత్తయ్య, నివాసం: ఇంటి నెం. 5-11-329/2, పోచమ్మకుంట, నయీమ్ నగర్, హన్మకొండ జిల్లా వాస్తవ్యులు గారితో భూమి విక్రయ ఒప్పందం ఏర్పరచుకొని కొంత విక్రయ ధనం ఇవ్వడం జరిగింది. కావున షెడ్యూలు దాఖల గల భూమిపై ఎవరికైననూ ఎలాంటి ఆక్షేపణలు గానీ, అభ్యంతరములు గానీ మరియు క్లయిములు గానీ ఉన్నచో తగిన సాక్ష్యాధారములతో (7) ఏడు దినములలోపు ఈ క్రింద తెలియ పరచిన అడ్రసుకు తెలుపగలరు లేని యెడల ఇందు షెడ్యూలు దాఖలా భూమి విషయమై ఎవరికి ఎలాంటి ఆక్షేపణలు గానీ అభ్యంతరములు గానీ మరియు క్లయిములు గానీ లేవని భావించి నా క్లయింటు రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. తరువాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

<u>షెడ్యూలు:</u> హన్మకొండ జిల్లా మరియు మండలం, వడ్డేపల్లి గ్రామము జవహర్ కాలనీలోని సర్వే నెం. 27/C లో గల ఖాళీ ప్లాట్ నెం. 2, విస్తీర్ణం: 196.66 చ.గజాలు లేదా 164.40 చ.మీ. గల భూమి ఈ దిగువ హద్దులలో కలదు. తూర్పు: ప్లాట్ నెం. 3, పడమర: 30 ఫీట్ల రోడ్, ఉత్తరం: 30 ఫీట్ల రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.1.

ఇట్లు: **మాచెర్ల మేఘనాథ్,** న్యాయవాది, ఇ.నెం. 18-4-4/1, ఉర్సు చమన్, కరీమాబాద్, వరంగల్. సెల్: 9704028324.

# విద్యార్థులకు సీఎం కేసీఆర్ అండ



విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

- **ఆకలి తీర్చేందుకే అల్పాహార పథకం**
- **పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, అక్టోబర్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పిల్లలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత(సక్సెస్) పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని శుక్రవారం ఆయన ప్రాంరభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మున్సిపాలిటీ అందించిన గ్లాసులు, ప్లేట్లను పంపిణీ చేశారు. అనంతరం విద్యారర్థులతో కలిసి అల్పాహారాన్ని తీసుకున్నారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో చల్లా మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందనన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో సర్కారు బడుల్లో మౌలిక వసతులు కల్పించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ, ఎంపీపీ స్వర్ణలత, జడ్పీటీసీ మొగిలి, డీపీవో జగదీశ్, ఆర్డీవో శ్రీనివాస్, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, ఎంఈవో రమాదేవి పాల్గొన్నారు. అనంతరం ఈ నెల 9న పట్టణంలో మంత్రి కేటీఆర్ పర్యటన ఉన్నందున ఏర్పాట్లను ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరిశీలించారు. ఆయన వెంట రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, దళితబంధు పట్టణ కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, ఎనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, కౌన్సిలర్లు ఉన్నారు.

# మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ ఆలోచన

- **సర్కారు నిర్ణయంతో విద్యార్థులకు లబ్ధి**
- **రోజూ ఉదయం 9.30 గంటలకు అల్పాహారం అందజేత**
- **ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, అక్టోబర్ 6: సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మోడల్ స్కూల్‌లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం ఆరగించారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారిలో ఏకాగ్రతను పెంచేలా తెలంగాణ సర్కారు ఈ నిర్ణయం తీసుకుందన్నారు. తల్లిదండ్రులు ఉదయమే వ్యవసాయ, కూలీ పనులకు వెళ్తుండడంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 23 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. దసరా కానుకగా ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా 28 వేల పాఠశాలల్లో అమలు చేస్తున్నారని కొనియాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రోజూ ఉదయం 9.30 గంటలకు అల్పాహారం అందిస్తారన్నారు. పాఠశాలలో పైఅంతస్తులో డైనింగ్ హాల్ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, ఎంపీపీ మోతె కళావతి, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి, నల్లా మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు వేముల సాంబయ్య గౌడ్, దార్ల రమాదేవి, శీలం రాంబాబు, పాషా, గోల్యా నాయక్, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ గంపరాజేశ్వర్‌గౌడ్, హెచ్ఎంలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి అల్పాహారం తింటున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఫారం నం.URC-2

**ఛాప్టర్ XXIలో పార్ట్-I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన**
(కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(b) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్ట్రర్) రూల్స్, 2014లోని రూల్ 4(1)కి అనుగుణంగా)

1. **మెస్సర్స్ కాసం ఎత్నిక్ వేర్,** ఒక భాగస్వామ్య సంస్థ కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని ఛాప్టర్ XXIలో పార్ట్-I క్రింద నమోదు కావచ్చునని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్‌కు దరఖాస్తు చేసిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లో సబ్-సెక్షన్ (2)కు అనుగుణంగా నోటీసు ఇవ్వడమైనది.

2. **కంపెనీ ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి.**
కొనుగోలు, అమ్మకం, ఎగుమతి, దిగుమతి, మర్చండైజర్లు, ట్రేడర్స్, కో-ఆర్డినేటర్స్, పంపిణీదారులు మరియు/లేదా ఇతర విధంగా అన్ని రకాల అప్పారెల్స్, డ్రెస్సెస్, దుస్తులు, అవుట్‌ఫిట్స్, గార్మెంట్స్, ఫ్యాబ్రిక్స్, టెక్స్‌టైల్స్, యార్న్, ఫైబర్స్, గార్మెంట్స్ కవరింగ్స్, హోసియరీ మరియు సిల్క్ లేదా అన్ని రకాల మరియు వివరణాత్మక మర్చండైజ్ మరియు అన్ని ఫైబర్‌లు, సింథటిక్ ఆర్టిఫిషియల్ & నేచురల్ ఫైబర్స్, నైలాన్, రేయాన్, జూట్ మరియు ఏవేని ఇతర ఫైబర్స్ లేదా పీచు పదార్థాల వస్త్రాల అనుబంధ ఉత్పత్తులు, ఉప-ఉత్పత్తులు మరియు అన్ని లేదా ఏదైనా వాటికి ప్రత్యామ్నాయాలు మరియు అన్ని ఇతర ఉత్పత్తులు మరియు ఫ్యాషన్ & లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు యాక్ససరీస్‌తో వ్యవహరిస్తుంది.

3. ప్రతిపాదిత కంపెనీ ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని డోర్ నం. 1-8-560/3,4, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్ జిల్లా, తెలంగాణ కార్యాలయం వద్ద తనిఖీ చేసుకోవచ్చును.

4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా వ్యక్తి తమ అభ్యంతరాన్ని వ్రాత పూర్వకంగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్ట్, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్- 500068 వారికి దాని నమోదిత కార్యాలయం వద్ద భాగస్వామ్య సంస్థకు కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా తెలియజేయవచ్చును.

తేది: 07-10-2023

**మెస్సర్స్ కాసం ఎత్నిక్ వేర్, నమశివాయ కాసం, శివప్రసాద్ కాసం, పుల్లూరు స్రవంతి, సంజయ్ బోహ్రా, కాసం కేదారి, యంసాని ప్రవీణ్ కుమార్, కాసం ధనలక్ష్మి**